


# ఇదీ ఒక ప్రేమ కథే!

సముద్రతీరంలో వాతావరణం చల్లగా ప్రశాంతంగా ఉంది.

ప్రేమలో పడిన ఒక బీద నాగేశ్వరరావు కొబ్బరిచెట్ల చాటున పొంచిఉండి చటుక్కున సినీసావిత్రి కళ్లు మూశాడు.

కుతూహలంతో తొంగి చూస్తున్నాడు కొంటె చందమామ. కాసేపటికి కొబ్బరిచెట్టు అడ్డం వచ్చింది. పాపం! సగం చచ్చిపోయి పక్కచూపులు మానేసి, మబ్బుల్లోకి తిన్నగా వెళ్లాడు. తిరిగి బుద్ధిగా వెన్నెల్లోకి వచ్చి ప్రశాంతయాత్ర సాగిస్తున్నాడు.

ఏవేవో ప్రేమఘట్టాలని ఊహించుకుంటూ, సిగరెట్టు పొగలను గాలిలోకి వదులుతూ పోజులు కొడుతూ కూర్చున్నాడు వేణుగోపాలం. నాలుగేళ్ల పాప అతనిపక్కనే కూర్చుని పిచ్చుకగూళ్లు కట్టుకుంటూంది.

అంతలో ఏదో వెలుగు వచ్చింది. కలకలలాడే ఆ బీచ్‌కే కళ తెచ్చింది ఆ మెరుపుతీగ.

అందరూ అటే చూస్తున్నారు కన్నార్పకుండా. అందరికంటె అందంగా ఉన్న ఆమె కారులోనుండి దిగింది.

పుష్పకవిమానాల్లోనుండి అప్సరసలు దిగివచ్చి హుషారైన సాయంత్రాలు మెరీనాలో గడిపి పోతూంటా రని వేణుగోపాలానికీ తెలుసు. అంతా అటే చూస్తూ ఉంటే, ఏమీ పట్టనట్టుగానే చకచకా వెళ్లి వేణుగోపాల్‌కి దగ్గర్లోనే కూర్చుంది ఆమె.

ఎందుకో?

వాళ్ల బాబుకూడా అక్కడే బంతిఆట ఆడుకుంటున్నాడు. పక్కనే చిన్ని కుక్కపిల్ల తోక ఆడించుకుంటూ గంతులు వేస్తోంది.

బీచ్‌లో జనాలు కాస్త పలచబడ్డారు. ఆ తరవాత ఆ అందాలబొమ్మ ఒయ్యారం ఒలక బోసుకుంటూ ముందుకు నడిచి వెళ్లి, ఎత్తుగా ఉన్న ఇసకతిన్నెమీద ముద్దుగా కూర్చుని, తన పాదాలను నీళ్లల్లో తడుపుకుంటూ కూర్చుంది.

ఆ పాదాల సౌందర్యాన్ని తిలకించటానికి దుడుకుగా

ముందుకు వచ్చిన సముద్రతరంగాలు వాటి సౌకుమార్యాన్ని అభినందించి మెల్లగా స్పర్శించి, తన్మయత పొంది, ధన్యత జెంది, తిరిగి అనంతంలోకి జారి కరిగిపోతున్నాయి.

చందమామను అవలోకిస్తున్న వేణుగోపాలుని దృక్పథానికి శీతాంశుని వల్లటి కిరణాలకన్న దివ్యమైనట్టి మధురానుభూతి అతని పరిధిలోకి వచ్చింది.

వేణుగోపాల్ చూపులకు ఎంతోమంది చూపుల బాణాలు అడ్డం వచ్చి, అతడు ఆమెను సరిగ్గా గుర్తు పట్టలేకపోయాడు.

అదీగాక సూటిగా ఆడవాళ్ల గుండెల్లోకి చూడటం అతనుపూర్తిగా మానేశాడు! అది పెళ్లి అయినతరవాత!

ముద్దబంతిపూవులాంటి ఆమె ముగ్ధమనోహర రూపం అతన్ని ఆకట్టుకుంది. అతను ప్రత్యేకంగా గమనించాడు ఆమెను.

ఆమె సావిత్రి — నిశ్చయంగా తన సావిత్రే అనుకున్నాడు.

సావిత్రితో వేణుగోపాలుని పరిచయం. . .

* * *

చదువుకుంటూండే రోజుల్లో సంక్రాంతిసెలవులకు రఘూమ్మని వాళ్ల ఇంటికి బయలుదేరాడు వేణు.

బ్రాడీపేటలో వాళ్ల ఇల్లు. అర్ధరాత్రి రెండింటికి రైలు దిగి వచ్చిన వేణు బాగా తెల్లవారిన తరవాత కానీ లేవలేదు. వరండాలో మంచంమీద పడుకున్న మనిషి కళ్లు తెరిచి, లేచి, చూసేసరికి ఎదురింట్లో ఓ దేవకాంత కనపడింది.

ఆ దేవకాంత అందాన్ని చూసి అతని కళ్లు రెప్పలార్పటం మరిచిపోయాయి.

అప్రయత్నంగానే 'విజీ' అని పిలిచాడు చెల్లెల్ని.

ముఖం కడుగుకోవటానికి నీళ్లూ, అవీ తెచ్చింది విజయ.

వేణు విసుక్కున్నాడు. బహుశా బెడ్‌కాఫీ తాగటం ప్రారంభించాడేమోననుకుని అమ్మకి చెప్పటానికి లోపలికి పోబోయింది.

కాని, వెళ్లలేదు.

వేణు కళ్లతో ప్రశ్నించాడు విజయను, ఎదురింట్లోకి చూపించి, ఎవరని. . . ఇంకా చాలా అర్థాలు గోచరించేటట్లు.

అర్థమైనట్లు తల ఊపిన విజయ తరవాత నవ్వింది.

ఎదురింటి కిటికీలోనుండి కనిపించిన బంగారు బొమ్మ క్షణంలో అదృశ్యమైంది.

కొద్దిసేపటికి బుద్ధిమంతుడులా నీటుగా ముస్తాబై పేపరు చదువుకుంటున్నాడు వేణు. అప్పుడప్పుడు పేపరు చాటుచేసుకుని ఎదురింటివేపు చూస్తూనే ఉన్నాడు.

అతను కూర్చున్న కుర్చీలోనించి తల కొంచెం పైకెత్తితే, ఆ ఇంట్లోని మూడు గదులూ, తలుపులూ, కిటికీలూ, వరండా, వెనకాల బాత్‌రూమ్‌లోకి వెళ్లే దారీ — అన్నీ కనబడుతున్నాయి.

ఎనిమిదిన్నర అయింది.

సావిత్రి — ఎదురింటి ఆఫీసరుగారమ్మాయి, వరండాలోకి వచ్చింది. కొప్పుదిమాదె దాసుకున్న జుట్టు ముడి వేసుకుంటూ, భుజంమీద టవల్‌తో ప్రత్యక్షమైంది. వరండాలో ఉన్న కుర్చీ లోపలికి తీసుకుని, గిరుక్కున

వయసులో ఉన్న పెళ్లికాని పిల్లలు మనసులు మార్చుకోవడం సహజం ... కొందరు చూపులతోనే ప్రేమించి, మూగబాసలు చేసుకుంటారు. ఆ మూగమనసులు ఎప్పటికీ ప్రతి కలుపుకోవు. వారి వారి తీరని కోరికలు, స్మృతులుగా నిలిచిపోయి రూపాంతరం చెందుతాయి.

క్షణంలో సగంలో మాయమైంది తటిల్లతలా. ఇంట్లోకి వెడుతూండంటే కింద రెక్కలు వేసిఉన్న ముందుగది కిటికీలోనించి సావిత్రి ముఖంమాత్రం దర్శనమైంది వేణుకు. ఆమె మధ్యగదిలోనుండి వనూ పైటకొంగు వెనకపక్కనుండి పూర్తిగా కప్పుకుని, లాగి, కట్టులోనికి గుచ్చింది. కూనిరాగం కులాసాగా తీస్తూందేమోననిపించింది.

అతనూ రాగం తీశాడు. ఆమె వంటింట్లోనించి బాత్‌రూమ్‌లోకి దారితీయటం గమనించాడు.

ఆ గదుల తీరునుబట్టి, తన అదృష్టాన్ని తలుచుకుంటూ, ఆ ఇల్లు కట్టించినవాళ్లకు ఓ మెచ్చుకోలు పారేశాడు ఉచితంగా.

స్నానం చేసి వచ్చిన సావిత్రి సాలార్‌జంగ్ మ్యూజియంలోని సాలభంజికబొమ్మలా తళతళలాడుతూ వచ్చి మధ్యగదిలోని స్క్రీన్‌పక్కకి డ్రెస్సింగ్ పూర్తిచేసుకోవటానికి వెళ్లింది.

ఆమె కనపడకపోయినా, తరవాత అతని కళ్లు వెతకటంమాత్రం మానేయలేదు.

కాలేజీకి టైము అయినట్లుంది.

హారను కొట్టుకుంటూ కారు వచ్చి రోడ్డుమీద ఆగింది.

వేణు హృదయాన్ని దోచుకున్న సావిత్రి వరండా మెట్లమీదినించి కిందికి దిగి కారులో కాలేజీకి వెళ్లింది.

'పాపం! ఎన్ని పుస్తకాలో?' అనుకున్నాడు వేణు.

ఆకర్షణీయమైన అందం ఆమెది. బంగారువన్నెకే చిన్నతనం తెచ్చే స్వచ్ఛమైన మేలిమి ఛాయ ఆమెది. ప్రాచీన శిల్పాలకు తీసిపోనిది ఆమె అవయవ సంపద. ప్రబంధవర్ణనలకు మించినది ఆమె రూపకల్పన.

ఏం చెప్పాలి?

ఆమె చీరకట్టులోనూ, నడకలోనూ ప్రత్యేకత కనబడుతూంది.

సావిత్రిలోని నిండుదనం వేణుని మురిపించింది. యూనివర్సిటీలోకూడా అటువంటి అందాలరాశిని అతను చూడలేదు.

ఎవరుమాత్రం చూశారు!

మొదటి చూపులోనే సావిత్రిని వేణు ప్రేమించాడు. వేరెవరైతేమాత్రం, ఏం చేస్తారు? . . .

. . . . . . .

. . . . . . . . .

'వేణూ!' లోపలినుండి భోజనానికి పిలుపు వచ్చింది.

## 'పసుమర్తి'

ఊహాలోకాల్లో స్వేచ్ఛావిహారం చేస్తున్న కథానాయకుడికి పిలుపు అందలేదు. వాళ్లమ్మ అతని పరధ్యానాన్ని పరికిస్తూనే ఉన్నది. అతని చెల్లెలు దాన్ని కప్పిపుచ్చటానికి అవస్థపడుతూనే ఉంది.

అన్నంలో ఏం కలుపుకున్నాడో, ఏం తిన్నాడో, ఎలా తిన్నాడోకూడా తెలియని అయోమయానంద తన్మయత్వంలో ఉక్కిరి బిక్కిరి అయ్యాడు వేణు.

నిమిషాలు, గంటలు లెక్కపెడుతూ సాయంత్రం వరకు గడిపాడు. నాలుగు కాగానే బాగా తయారై ఓవర్‌బ్రిడ్జిమీదికి బయలుదేరాడు. కాలేజీ ఆడపిల్లలు ఆ దారంట పోక తప్పదు. కుర్రాళ్లకు అక్కడ నిలబడటం ఒక హాబీ. ఆ సంగతి వేణుకుకూడా తెలుసు. అందరికీ తెలిసినదే.

ఆ సీతాకోకచిలుకలమధ్య తన ముద్దుల బంగారు చిలుకకోసం కళ్లు ఎరువు తెచ్చుకుని చూస్తున్నాడు వేణు. కాలేజీలు వదిలే టైము. అందరూ హడావిడిగానే ఉన్నారు. ఎవరి పని వారిదే.

ఇంతలో "మిస్టర్!" అని కాలేజీనుండి వెనకబడుతున్న షోకిల్లా యువకునిమీదికి కాలిచెప్పు తీసింది, ఓ సావిత్రిలాంటి పవిత్రచరిత.

సభ్యతను మించినవాడికి బుద్ధి చెప్పవద్దూ?

"మర్యాదగా ప్రవర్తించకపోతే జాగ్రత్త. బ్రదర్, నువ్వు ఏం కావాలనుకున్నా, నే నివ్వగలిగేదీ, ఇచ్చేదీ ఈ బహుమానమే." దుర్గలా గర్జించింది.

జనం పోగయ్యారు.

తల ఎక్కడో పెట్టుకున్న మునుగువీరుడు సందులో సందని తప్పించుకుని పారిపోయాడు.

ఆ తరవాత జనసమ్మర్దపు గోల తగ్గింది.

ఈ హడావిడి ఉడికేలోగా సావిత్రి కారు వెళ్లింది.

ఆ జ్యోతి క్షణంలో వేణును దాటింది. తిన్నగా నడుచుకుని, కాళ్లీడ్చుకుంటూ కొంపకు చేరాడు చీకటి పడకముందే.

సావిత్రి వాళ్ల స్నేహితురాళ్లతో కారమ్స్ ఆడుతూంది.

విజయకూడా వాళ్లింటి వరండాలోనే ఉంది.

కటకటాల వరండాలో పడకకుర్చీలో కూర్చుని పక్కచూపులు సారించాడు. ఇంట్లోనించి అమ్మ చూస్తుందేమోనని లోపల జంకు.

సావిత్రి వాళ్లమ్మ చూసినా మరి కష్టమేగా!

అయినా విజయకూడా సావిత్రితో ఉంది గదా అని పిచ్చిధైర్యం.


ఇద్దరు అబ్బాయిలు సైకిల్‌మీద అటూ, ఇటూ షికార్లు చేస్తున్నారు. వాళ్ల దృష్టి సావిత్రి మీదే. సావిత్రి అందాన్నీ, ఆమె స్నేహితురాళ్లనీ ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యానం చేసుకుంటూ పహరా కాస్తున్నారు. హుషారుగా. సైకిల్‌బెల్ వాయించటం ఈరకం గూండావారులకు అలవాటే.

ఈ గోలంతా వేణు బాగానే పరిశీలిస్తున్నాడు. ఈ రోడ్డురోమియోల నెవ్వరినీ సావిత్రి ఖాతరు చెయ్యలేదు. చెయ్యదని అతని మనస్సు నొక్కి చెప్పింది.

'ఆఁ ఏళ్లొంత సావిత్రిముందు! తనైతే ఎదురింటివాడు. విక్షేపంగా చదీ చప్పుడూ కాకుండా ఆమెని ఆరాధించవచ్చు. ఏక 'లవ్వ'డిలా ఏమైనా చేసుకోవచ్చు, తప్పు లేదు. పెద్దవాళ్లకు తెలియకుండా ఒళ్లు దగ్గిర

# హళేబీడు హొయసలేశ్వరాలయం

**వేమూరు కామేశ్వరరావు**




అర్జునుడు

హళేబీడు బెంగుళూరు—హుబ్లి రైలుమార్గంలో బాణావర రైల్వే స్టేషనుకు 18 మైళ్ళ దూరంలో ఉన్న ఒక గ్రామం. బేలూరునుంచి హళేబీడు 10 మైళ్ళ దూరంలో ఉన్నది. చుట్టూ పర్వతపంక్తులు కలిగి ప్రకృతి రామణీయకతతో విలసిల్లే లోయలో నున్న దీ గ్రామం. రాష్ట్రకూటులు ఇచ్చట ద్వార సముద్రం అనే బ్రహ్మాండమైన తటాకాన్ని నిర్మించారు. నాటినుంచి హళేబీడును ద్వారసముద్రమని కూడా పిలుస్తారు. 12 వ శతాబ్ది ప్రారంభంలో హొయసల ప్రభువులు ఇచ్చట ఒక చక్కటి పట్టణాన్ని, కోటను నిర్మించి రాజధానిగా చేసుకున్నారు. కోట చుట్టూ త్రవ్విన కందకాన్ని ద్వారసముద్రంతో కలిపారు. ఈనాడు చిన్న గ్రామంగా ఉన్న హళేబీడు హొయసలుల పరిపాలనాకాలంలో అపారమైన ప్రజా బాహుళ్యంతోను, కవులు, పండితులు, గాయకులు, శిల్పులు మున్నగువారికి నెలవుగా ఉండి తులలేని శిల్పకళా సంపదతో విరాజిల్లుతుండేది. 1311 లో మాలిక్ కాఫర్ ఈ పట్టణంమీదికి దండెత్తి వజ్ర వైడూర్యాలను, వెండి బంగారాలను ఒంటెలమీద ఢిల్లీకి తరలించుకువెళ్ళాడు. 1326 లో మహమ్మద్ బిన్ తుగ్లక్ సైన్యాలు ఈ నగరంమీద పడి కొల్లగొట్టాయి. 1342 లో మధుర సుల్తానుకు, హొయసల ప్రభువు మూడవ బల్లాలునకు జరిగిన యుద్ధంలో బల్లాలుడు మరణించడంతో ఈ నగర ప్రాముఖ్యం సన్నగిల్లింది.

హళేబీడులో హొయసలులు నిర్మించిన పెక్కు దేవాలయాలు, శిథిలాలు ప్రాచీన వైభవాన్ని స్ఫురింపజేస్తాయి. వీటిలో ముఖ్యమైనది హొయసలేశ్వరాలయం. దీనిని వైష్ణవమును స్వీకరించిన విష్ణువర్ధన ప్రభువు నిర్మించడం విశేషం. ఈ ఆలయం బయట నుంచి చూడడానికి ఒకటిగానే కనిపించినప్పటికీ, లోపల ఒకదాని ప్రక్కన ఒకటిగా రెండు గుళ్ళున్నవి. దక్షిణపు వైపు గుడిలోని లింగమును విష్ణువర్ధన హొయసలేశ్వర లింగమని, ఉత్తరపువైపు గుడిలోని లింగమును అతని పట్టమహిషి శాంతలాదేవి పేరుతో శాంతలేశ్వర లింగమని పిలుస్తారు. రెండు ఆలయాలు ఎత్తయిన నక్షత్రాకారపు ఉపపీఠంమీద నిర్మించబడ్డవి. ఒక్కొక్క ఆలయంలో గర్భగృహం, అంతరాళం, నవరంగ మంటపం ఉన్నవి. రంగమంటపమున కెదురుగా నందిమంటపమున్నది. దక్షిణ వైపున్న ఆలయానికి ముందరగా సూర్యునకు చిన్న గుడి యొకటి ఉన్నది. ఉపపీఠంయొక్క పై భాగం వెడల్పుగా ఉండి ప్రదక్షిణాపథంగా ఉపయోగిస్తుంది. ఉపపీఠంమీద నుంచి కనిపించే అధిష్ఠానం 12 వరుసలుగా విభజింపబడి ఒక్కొక్కదానిలో ఏనుగులు, హంసలు, మాలికా మాలికలు, మకరములు, అశ్వములు ఉన్నవి. ఇవిగాక ఒక వరుసలో భారత, భాగవత, రామాయణ ఘట్టములు చెక్కబడియున్నవి. అధిష్ఠానముపై గల కుడ్యము మీద సుమారు మూడడుగుల ఎత్తు గల శిల్పముల వరుస లున్నవి. వీటిలో సముద్ర మథనము, పారిజాత వృక్షమునకై కృష్ణునకు, ఇంద్రునకు జరిగిన సంఘర్షణ, మహాభారత యుద్ధము, అర్జునుడు మత్స్య యంత్రమును ఛేదించుట, కిరాతార్జునీయము, భీముడు దుశ్శాసనుని చంపుట మొదలగునవెన్నో చూడవచ్చును. ఈ శిల్పాలలో స్వర్ణకారుని జిలుగు నగిషీ పనివంటి పనితనం కన్పిస్తుంది. ఈ శిల్పములను చెక్కిన శిల్పుల పేర్లుకూడా కొన్నిచోట్ల చెక్కబడ్డవి. బేలూరు చెన్నకేశవాలయంలోవలెనే ఈ ఆలయంలో కూడా మదనిక లనబడు స్త్రీ విగ్రహా లుండేవి. వాటిలో కొన్నిమాత్రమే ఇప్పుడు కనిపిస్తాయి. ఈ ఆలయాల మీద విమానములు నిర్మించినది, లేనిది తెలియదు. ఫర్గుసన్ పండితుడు ఈ ఆలయాన్ని ఏథెన్సులోని పార్థినన్ మందిరంతో పోల్చాడు.

హళేబీడులో కొన్ని జైనాలయాలు, కేదారేశ్వరాలయమను మరియొక పెద్ద హొయసల దేవాలయం ఉన్నవి.



నటరాజ

బౌద్ధము నవలంబించిన శిల్పులు బుద్ధ జాతక కథలను తమ సంప్రదాయము ననుసరించి అమరావతీ, అజంతా, ఎల్లోరాలలో రాళ్ళపై అనువదించగా హైందవ శిల్పులు కళాసమాధిని మునిగి నిరుపమమైన నిర్మాణ కౌశలము నార్జించి అపూర్వమును, విస్మయజనకము నగు రీతిలో రామాయణ, భారత, భాగవత కథలు శిలలపై అవతరింపజేశారు. సర్వాంగ సుందరములు, సుందర శిల్పశోభితములైన హొయసల దేవాలయాలు భారతీయ శిల్ప సంప్రదాయమునకు ఉత్కృష్ట నిదర్శనములు. ★



గోవర్ధనగిరిధారి

---

ఉంచుకోవాలి. అంతే' అనుకున్నాడు వేణు.

విజయ వచ్చేటప్పుడు సావిత్రిదగ్గిరనుండి ఏదో పుస్తకం తెచ్చింది. ఆ పుస్తకం సావిత్రి తనకే ఇచ్చినట్లు వేణు ఆనందించాడు. భోజనాలు అయిన తరవాత పుస్తకం పట్టుకుని కూర్చున్నాడు. పేజీలు తిప్పటమేగాని మనస్సు, ధ్యాస అంతా వేరొక చోట లగ్నమై ఉన్నాయి.

సావిత్రికూడా ముందుగది కిటికీ తలుపులు తీసి, హాయిగా చదువుకుంటూంది. తనకు తెలియకుండానే అందాన్ని ఒలకబోసుకుంటూంది. జాగ్రత్తగా పదిలం చేసుకున్నాడు. దానికోసం అతని గుండెలమీద గూడు కట్టించాడు. ఆమె రూపాన్ని ఆ మందిరంలో ఉంచి దానికి ప్రాణం పోశాడు.

చదువుతున్న అక్షరాలు గజిబిజిగా కనిపించాయి అతనికి. విజయవచ్చి 'హోమ్‌వర్క్' అని ఏదో లెక్క అడిగింది.

''తరవాత చెబుతానులే, పో ''అన్నాడు విసురుగా విసుక్కుంటూ వేణు.

ఆ పిల్ల పడుకున్న తరవాత ఎప్పటికో నిద్ర పట్టింది అతనికి. రాత్రి అంతా దొర్లుతూనే ఉన్నాడు.

కలలో కలవరింతలు. . . ఏమిటో మూల్గులు . . . ఇంకా ఏమో. . .

వాళ్లమ్మ పొద్దున్నే అడిగింది.

''ఏరా! తెనాలి వెళ్ళివస్తావా? మీ మామయ్య మొన్న వచ్చి మరీ మరీ చెప్పి వెళ్ళాడు.''

''నేనుకూడా రావద్దా, అన్నయ్యా?'' విజయ సరదా పడింది.

మామయ్య కూతురు అతని కళ్ళ ముందు కదిలింది. . .

సావిత్రి అతని మనస్సులో మెదిలింది . . .

''ఏరా!'' అన్నాడు వాళ్ల నాన్న.

''చూద్దాంలేవే!'' అన్నాడు అమ్మతో.

''అంత తొందరేం లేద్దురూ'' అని కంగారుగా

కాఫీ తాగి వంటింట్లోంచి బయటపడి వరండాలోకి వచ్చాడు. పడకకుర్చీకి అతుక్కుపోయాడు.

సావిత్రి కనపడింది.

అంతా మామూలే.

సావిత్రి ప్రతి కదలిక తన ప్రేమ కన్వయించు కున్నాడు.

ఆ పిల్ల నవ్వింది.

కటకటాల వెనక కాపుకాసిన వెయిటరును చూసి నవ్విందా?

ఎందుకు మరి. . .?

వేణు సంబరపడ్డాడు, తన దేవత కటాక్షించినందుకు, త్వరలోనే ప్రత్యక్షమై, స్వయంగా అనుగ్రహించక పోదని.

పగలంతా విరహగీతాలు వల్లెవేసుకున్నాడు.

అడ్డ రోడ్డురోమియోలు మామూలు ప్రకారం సహారా కాస్తూ వేణు బాధ గమనించారు.

"ప్రవరుడురోయ్!" అని పెద్దగా అరిచారు వాళ్ళు.

వాళ్ళ దృష్టిలో సావిత్రి వరూథినే అనుకున్నాడు వేణు.

తనని అందలం ఎక్కించారని అతని భావన.

అతని ముఖం అంత వెర్రిముఖంలా కనిపించిం దేమో వాళ్ళకుగాని?

సావిత్రి వీళ్ళ నెవరినీ అంతగా పట్టించుకోలేదు.

విజయే రాత్రి చెప్పింది, సావిత్రి వాళ్ళది బెంగుళూరని. చాలాకాలంనించి ఇక్కడే స్థిరపడి పోయారట.

స్వయంగా మిగిలిన వివరాలు సేకరించాడు. చివరికి తేలిందేమంటే, 'సావిత్రిని పెళ్లి చేసుకుంటాను' అని పైకి గట్టిగా అంటే, వాళ్ళ నాన్న వీపు విరగగొట్టే పరిస్థితి అది.

బ్రహ్మ రుద్రాదులను ఎదిరించి నిలబడటం ధీరత్వం అని, విజ్ఞత అని, మొగతనం అని అతను అనుకోలేదు. . .

రోజులుమాత్రం యథాప్రకారంగానే గడుస్తు న్నాయి.

వాళ్ళిద్దరి కళ్ళు కలుసుకుంటున్నాయి.

అమ్మాయికి అబ్బాయి దగ్గిరవుతున్నాడు సంజ్ఞా లోకంలో.

అబ్బాయిని అమ్మాయి అర్థం చేసుకుంటు న్నట్టుగా కొద్దికొద్దిగా తెలుస్తూ ఉంది.

"ఎప్పుడు నువ్వు వెళ్ళారిరా?" అన్నాడు వేణూ వాళ్ళ నాన్న.

మారుమాట్లాడకుండా వేణు యూనివర్శిటీకి వెళ్లిపోయాడు. స్నేహితులు చుట్టుముట్టారు. ఏమైనా విశేషాలు ఉంటే బయటకు లాగుదామని, "సెలవుల్లో చిక్కావేం కథరా, నాన్నా!" అన్నారు.

ఏదో చెప్పాడు వేణు.

మనస్సులోని సావిత్రి 'ఏయ్' అంది.

హృదయాంతరాళంలోని బొమ్మను చిరునవ్వుతో శాంతింపజేశాడు.

. . .

పరీక్షల సీజను . . . మార్చి . . . ఏప్రిల్ . . . థియరీ పరీక్షలన్నీ అయిపోయాయి, ప్రాక్టికల్స్‌కి ఒక వారం వ్యవధి ఉందన్నారు.

నోటీసు బోర్డు చూశాడు.

సావిత్రి రూపం అతని ముందు ప్రత్యక్షమైంది.

మరుక్షణంలో గుంటూరులో వాలాడు వేణు, రాత్రి మూడింటికి. ఇన్నాళ్ళు నిరీక్షించిన కళ్ళు తెల్లవారే వరకు అలాగే వేచి ఉన్నాయి, ఆ ప్రేమమూర్తి సౌందర్యాన్ని సందర్శించేందుకై!

తెల్లవారింది.

కటకటాల వరండాలోనించి దొంగచాటుగా ఎదురింట్లోకి తొంగి చూశాడు.

ఎత్తయిన అరుగులమీద లావుపాటి పిన్నిగారు పళ్ళు తోముకుంటున్నారు.

"విజ్జీ" అని పెద్దగా అరిచాడు వేణు.

చెల్లెలు పరిగెత్తుకుంటూ వచ్చింది.

ఎదురింటివేపు చూపించి, విజయను కళ్లతోనే ప్రశ్నించాడు.

కాఫీ తాగేటప్పుడు నవ్వుతూ ముక్తసరిగా విజయ చెప్పింది "సావిత్రి వాళ్ళ నాన్నగారికి ట్రాన్స్‌ఫరై వెళ్లిపోయారు" అని.

వేణు గుండె ఆగలేదు. కానీ ఆగినంత పనైంది.

కళ్ళు తిరిగి, తల తూలి నిస్పత్తువగా వరండా లోని వాలుకుర్చీలోకి వాలిపోయాడు. కటకటాల మధ్యలోనించి కళ్ళు శూన్యంలోకి చూస్తున్నాయి.

తరవాత సావిత్రి ప్రేమవలని బెంగనించి కోలు కున్నాడు. . . . . .

ఉద్యోగంలో చేరిన కొన్నాళ్లకు మామూలుగా అనుకున్నట్టుగానే మామయ్య కూతురు పెళ్ళామయింది.

ఇంత కథా కమామిషూ జరిగిన తరవాత కాలమూ ఆగిపోలేదు, మరి.

* * *

బీచిలో బాబు కుక్కబంతి ఆట ఆడుకుంటున్నారు. ఆడుకుంటూంటే బంతి పాపదగ్గిరికి వచ్చి పడింది. దాన్ని అందుకోవటానికి పాప ముందుకి ఉరికింది. భౌమని కుక్కపిల్ల.

పాప కెవ్వున కేక వేసింది.

బాబు వచ్చి కుక్కను దగ్గిరికి తీసుకున్నాడు.

"సారీ, పాపా!" బాబు అన్నాడు.

"నా పేరు సావిత్రి" అంది పాప.

కాసేపు పిల్లలే దేముళ్ళై, సర్వం మరిచి ఆడు కున్నారు.

ఏవో ఊహాజనిత ప్రేమలోకాల్లోనించి ఊడిపడి వచ్చి వేణుగోపాల్ వారితో కలిశాడు.

దూరాన కారుహారన్ మోగింది.

సావిత్రి కారులో వెళ్లటానికి రెడీగా ఉంది.

పాపకు టాటా చెప్పాడు బాబు.

పాపకూడా 'డీటా' చెబుతూ చేతులు ఊపింది.

"వేణూ!" సావిత్రి పిలిచింది.

ఉన్నట్టుండి వినిపించిన ఆ పిలుపుకి "సావిత్రీ" అని ఉలిక్కిపడ్డాడు. ఆ మాట పైకే అనేశాడు. పాప లేచి వచ్చింది.

వేణుగోపాల్ సావిత్రిని తీసుకుని లేచాడు.

సావిత్రి వేణూని తీసుకుని కారులో వెళ్ళిపోయింది, చిన్నారి కుక్కతోసహా.

ఆశ్చర్యపడిన వేణుగోపాల్ ఆలోచించాడు. ఎంతగా ఆలోచించినా, అనుమానం వచ్చింది ఒక్కటి.

'ఎన్నో ముద్దు పేర్లు ఉండగా, సావిత్రి తన పుత్రుని పేరు 'వేణూ' అని తన పేరే ఎందుకు పెట్టుకుంది?'

మరి తను?. . .

తన ఊహాల్లో మధురంగా మురిపించినందుకు, తన ఆరాధ్యదైవంగా కొన్నాళ్ళు తన కలల్లో, కళ్లల్లో నిలిచినందుకు తను ముద్దుగా కూతురు పుడితే 'సావిత్రి' అని పిలుచుకుంటున్నాడు.

తన దేవత పేరు తను పెట్టుకున్నాడు. . .

మరి అయితే సావిత్రికూడా. . .


అయితే మరి సావిత్రి ఆ రోజుల్లో. తనను అర్థం చేసుకుందా? అభిమానించిందా?

బేబీసావిత్రిని ఎత్తుకుని ముద్దు పెట్టుకుని ఇంటికి తీసుకువెళ్లాడు, ప్రమాదం లేని ప్రేమకథ నడిపించిన హీరో. . . శ్రీ వేణుగారు.

అన్నట్లు, ఇదీ ఒక ప్రేమకథే! కాదు, మరి! ★


## వాయిదాలమీద ట్రాన్సిస్టర్

నెలసరి రు. 10 — ల వాయిదాల మీద పొందండి. జపాన్ మోడెల్, అఖిల ప్రపంచపు 3 బాండ్ల ట్రాన్సిస్టర్. వెల రు. 265/—.



**CAPITAL TRADERS (WAPV)**
**P.B. 1477, Delhi-6**

## గజ్జి దురద

మీ చర్మమురోగముల కొట్టకొలది మాత్మ్రదంత్రము లలో అనేక విధములగు క్రిమి జాలములు దాగి యుండి చర్మమునకు దురద, పగుళ్ళు, కలిగిం చుటపిశాక గజ్జి, చర్మము రాలుట, చర్మము మంట, చీము, తామర, పొక్కు, మైలిమలు, పాదము లలో దురద, తదితర లక్షణములను పుట్టించును. సాధారణ చికిత్సల ద్వారా క్రిములు నశించకుండు టచే తాత్కాలిక ఉపశాంతి మాత్రమే కలుగును. శాస్త్రోక్తముగా తయారైన నిక్సోడెర్మ్ (NIXODERM)తో వెంటనే క్రిములు నశించుట వేగాక మీ చర్మము మృదువుగాను, శుభ్రముగాను ఉండుటకు యీ మందు తోడ్పడగలదు. చర్మ వ్యాధులకు కారకమైన క్రిములను నిశ్చయముగా సంహరించు నిక్సోడెర్మ్ (NIXODERM)ను నేడే మీ కెమిస్టు వద్ద కొనండి.